### టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

జగిత్యాల,పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా విద్యాధికారులుతెలిపసారు. ఈ మేరకు టీచర్లను, విద్యార్థులను సన్నద్ధం చేశామని అన్నారు. ఈ మేరకు మండలాలవారీగా సమీక్ష చేస్తున్నామని అన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలనిఅన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పదోతరగతి విద్యార్థులకు సంబంధించి పరీక్షలకు సిద్ధం చేస్తున్న తీరు, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్న బోధన, పరీక్షలకు సిద్ధం చేస్తున్న విధానంపై ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణ సాధించాలనీ, అందుకు అనుగుణంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఇదిలావుంటే ఉమ్మడి సర్వీసు నిబంధనల అమలుకు సుప్రీం కోర్టు మార్గం సుగమం చేయడంపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :304 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: గురువారం 08-02-2024 | పేజీలు:4 వెల: 2.00

## మేడారంలో జనజాతర సందడి



ములుగు,ఫిబ్రవరి7: ములుగు జిల్లా మేడారంలోని కన్నెపల్లిలో గుడిమెలిగే పండుగ ప్రారంభమైంది. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల్లో పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం మహాజాతర ప్రారంభానికి నాందిగా గుడిమెలిగే పండుగ చేస్తామని పూజారులు తెలిపారు. గుడిమెలిగే పండుగలో భాగంగా సమ్మక్క, సారలమ్మ ఆలయాల పైకప్పులను గడ్డితో పూజారులు కప్పారు. సమ్మక సారలమ్మ జాతర ఉండడంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. భక్త జనసందోహంతో మేడారం సందడిగా మారనుంది. పెద్ద ఎత్తున్న బంగారాన్ని సమ్మక సారలమ్మకు భక్తులు సమర్పిస్తుంటారు. ప్రభుత్వం కూడా సదుపాయాలు కల్పించి, భక్తులకు ఇబ్బదులు రాకుండా చేస్తోంది. రెండేళ్ల కోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా ఘనతను చాటుకోనుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు ఈ జాతరను ఆరాధిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. రెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర కావడంతో పాటు తెలంగాణ గిరిజన జాతర కావడంతో ప్రపంచ గుర్తింపు దక్కింది..మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటు న్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజలుగా తరలివచ్చి గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అన్నీ తామై అధికారులను నడిపిస్తున్నారు. ఏటా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనంగా మారుతోంది. ఇక్కడి రావడం ఎంతో అదృష్టమని అత్యధికులు ఆనందపారవశ్యం చెందుతారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే. అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్ధిని రెండేళ్లకోమారు చాటుకుంటున్నారు. అధికారులు కూడా అంకితభావంతో పని చేస్తారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయింది. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు 15కోట్లను కేటాయించారు. మేడారం సమ్మక్క-సారక్కలు ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని చెప్పుకుంటారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట పటిమకు నిలువెత్తు ప్రతిరూపం. ఈ మహాజాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మేడారం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ప్రకటించారు. ఈ మహాజాతర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రపంచమే అబ్బుపడేరీతిలో ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క చెప్పారు. ఇకపోతే జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమాచరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. భక్తులు జాతర జరిగే సమయం లోనే కాదు.. ఇక్కడికి వచ్చి నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. గద్దెలను దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోప తండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించు కోవడానికి లక్షలాదిమంది తరలివస్తారు. భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరే నాటికి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. తెలంగాణ నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా తరలివస్తారు. ఆ సమయంలో క్యూలైన్లు, గద్దెల ప్రాంగణం కిక్కిరిసి పోతుంది. జంపన్నవాగు పుణ్యస్నానాలతో పులకించిపోతుంది. వనదేవతలకు ఎత్తుబంగారం, ఒడిబియ్యంతో మొక్కులు సమర్పించి తల్లీ సల్లంగ సూడు.. రెండేళ్లకోసారి వస్తాం అంటూ తిరుగు ప్రయాణం అవుతారు.

## పార్లమెంట్ బరిలో కొప్పుల.. లైన్ క్లియర్ చేసిన కేసీఆర్



పెద్దపల్లి: పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేయనున్నారు. గత కొన్ని రోజులుగా పార్లమెంటు బరిలో కారు పార్టీ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ లలో ఒకరు పోటీ చేస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. మంగళవారం ప్రస్తుత ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలో దించాలని నిర్ణయించారు. పెద్దపల్లి ఎంపీ స్థానానికి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని అధినేత కేసీఆర్ కొప్పుల ఈశ్వర్ కు సమాచారం అందించారు. సీపీఐ ఎంఎల్ నుండి టీడీపీలో చేరిన అనంతరం కొప్పుల ఈశ్వర్ మొదటిసారిగా 1994లో మేడారం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. 2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రారంభించిన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన కొప్పుల ఈశ్వర్ 2004లో మేడారం అసెంబ్లీ స్థానం నుండి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 మేడారం, 2009, 2010లో ధర్మపురి నుండి వరుసగా విజయం సాధించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం 2014లో విజయం సాధించి ప్రభుత్వ చీఫ్ విప్ గా చేశారు. 2018లో ఆరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం కేసీఆర్ మంత్రివర్గంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవంతో పాటు సింగరేణి కార్మికుల్లో మంచిపట్టున్న కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దించితే పెద్దపల్లి పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగరవేయవచ్చని అధినేత కేసీఆర్ భావించి ఈశ్వర్ అభ్యర్థిత్వానికి లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది. అధినేత నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో కొప్పుల ఈశ్వర్ నూతన ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పార్లమెంటు పరిధిలో జరిగిన సన్నాహక సమావేశాల్లో పాల్గొని కార్యకర్తలకు ధైర్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థిగా ఖరారు కావడంతో మిగతా పార్టీలు అభ్యర్థుల వేటలో పడ్డాయి. ప్రస్తుత ఎంపీ వెంకటేష్ నేతకు కాంగ్రెస్ టికెట్ దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఆయనతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తనయుడు గడ్డం వంశీ, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎంపీ సుగుణ కుమారి, గోమాస శ్రీనివాస్, గజ్జల కాంతం, అసంపల్లి శ్రీనివాస్, ఊట్ల వరప్రసాద్, శ్యాం, సందీప్ లతో పలువురు కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ బలమైన అభ్యర్థి కోసం వేట ప్రారంభించింది. తాజా పరిణామాలతో పెద్దపల్లి పార్లమెంటు పోరు రసవత్తరంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## అసెంబ్లీ ఉన్నది మీరు తిట్టుకోవడానికేనా..



హైదరాబాద్,సర్కార్ వద్ద పైసల్లేవని, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సాక్షాత్తు ముఖ్యమంత్రే చెప్పారని, అట్లాంటప్పుడు ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో హామీలను అమలు చేయడానికి మీ దగ్గరున్న ప్రణాళిక ఏమిటో అసెంబ్లీ వేదికగా ప్రజల ముందుంచాలని ఎంపీ బండి సంజయ్ కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఉదయం గ్రామమంతా కలియ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామస్థులతో ముచ్చటించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఒకాయనేమో(సీఎం రేవంత్ రెడ్డి) అసెంబ్లీలో మీ సంగతి తేలుస్తానంటడు.,.. ఇంకొకాయనేమో (కేసీఆర్) నువ్వు నన్ను టచ్ కూడా చేయలేవంటడు%% అసెంబ్లీ పెట్టుకునేది వీళ్లు ఒకరికొరు తిట్టుకోవడానికేనా? మరి ప్రజల బతుకుల సంగతి తేల్చేదెవరు? మీరు తిట్టుకోవాలంటే పరేడ్ గ్రౌండ్ మైదానాన్ని నేనే బుక్ చేస్తా%% తిట్టుకుంటారో.. కొట్టుకుంటారో అక్కడే తేల్చుకోండి. అసెంబ్లీని మాత్రం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి వేదికగా మార్చండి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, ప్రజలకిచ్చిన హామీలపై కాంగ్రెస్, గత ప్రభుత్వ తప్పిదాలపై బీఆర్ఎస్ నేతలు ప్రజల దృష్టి మళ్లించేందుకే అసెంబ్లీ వేదికగా ఒకరికొకరు తిట్టుకునే కార్యక్రమానికి తెరదీశారని అన్నారు. కోరారు. రేషన్ కార్డు ప్రాతిపదికగా రూ.500ల కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు కరెంట్ ఛార్జీల మాఫీ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయమన్నారు.గత పదేళ్లుగా అన్ని అర్హతలున్నప్పటికీ 10 లక్షల కుటుంబాలకుపైగా ప్రజలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వారంరోజుల్లో అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెలలో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నాయనే విషయం సాధారణ ప్రజలకు సైతం అర్థమైందని, అయినప్పటికీ 6 గ్యారంటీలను ఇంకా అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ పేరుతో తప్పించుకుంటే కుదరదన్నారు. 6 గ్యారంటీలతోపాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఎకరానికి రూ.15 వేల రైతు బంధు ఇవ్వాల్సిందేనని, అట్లాగే మహిళలకు రూ.2,500లు, ఆసరా పెన్షన్ కింద రూ.4 వేలు, ఇండ్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం అందించాల్సిందేనని అన్నారు. ముఖ్యంగా ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎన్నికల షెడ్యూల్ వెలువడేలోపే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే 2 లక్షల ఖాళీల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని, ఉద్యోగులను రాచిరంపాన పెట్టేలా ఉన్న 317 జీవోను సవరించాల్సిందేనని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడోస్థానమేనని చెప్పిన బండి సంజయ్ కుమార్ ఈ విషయం బీఆర్ఎస్ నేతలకు అర్థమై ఎన్నికల నుండి ఏ విధంగా తప్పించుకోవాలనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారని చెప్పారు.

## రూ.2.86లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జగన్ ప్రభుత్వం..



అమరావతి, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86, 38 కోట్లతో ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ. 2,30,110 కోట్లు ఖర్చు, రూ.30.530 కోట్ల మూలధన వ్యయం. రూ.24,758 కోట్ల బహుమతి లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు ప్రదర్శించబడింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51 శాతం ద్రవ్యలోటు, జీఎస్‌డీపీలో 1.56 శాతమని ఆర్థిక బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించే సమయంలో మహాత్మాగాంధీ సందేశంతో మొదలుపెట్టారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్న ఆయన.. మేనిఫెస్టోను సీఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావించారు.లక్ష35వేల మంది ఉద్యోగాలతో గ్రామ సచివాలయాల ఏర్పాటు చేశామన్నారు. రెండున్నర లక్షల మంది వాలంటీర్లతో గడపగడపకూ పాలన అందంతో. ప్రతి విద్యార్థికి టోఫెల్ ధృవీకరణ పత్రం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం 9,52,927 ట్యాబ్‌లను పంపిణీ చేశామని, 34.30లక్షల మంది విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచామన్నారు. వెయ్యి స్కూళ్లలో సీబీఐ సిలబస్ అమలులో ఉంది. అంబేద్కర్, వైస్సార్ లాంటి దర్శనికుల ఆలోచనతో ప్రభుత్వం పాలన కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ సమస్యలను పాత, మూసపద్ధతులతో కాకుండా సరికొత్త విధానాలను అవలంభించామన్నారు.పాలనా వికేంద్రీకరణతో పౌరసేవ లను వద్దకు తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పాలనా విభాగాలను పునర్వ్యవస్థీకరించి అన్ని వర్గాల వారికి సాధికారత అందించామని చెప్పారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం చేసేలా పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియాను ప్రవేశపెట్టాం. వెయ్యి పాఠశాలల్లో 4,39,395 మంది విద్యార్థులను సీబీఎస్ఈ పరిధిలోకి తీసుకొచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ పాఠ్యప్రణాళిక, ప్రతీ విద్యార్థికి టోఫెల్ ధ్రువీకరణ పత్రాన్ని అందించేలా ప్రయత్నం చేస్తున్నాం.కొత్త పారిశ్రామిక విధానంతో సంపన్న ఆంధ్రా..రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో భూభద్ర ఆంధ్రాగా ఆంధ్రప్రదేశ్ మారిందని తెలిపారు. ఇప్పటి వరకు ఎవరూ చేయని పనులు జగన్ ప్రభుత్వం చేసిందని చెప్పారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణాం ధ్ర, సంక్షేమాంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామన్నా రు. పాలనాపరమైన పునర్నిర్మాణంలో 13 కొత్త జిల్లాలు, 26 కొత్త నవంబర్ డివిజన్లు, పోలీస్ డివిజన్లు ఏర్పాటయ్యాయి. కొత్తది, పోలీస్ డివిజన్లను కుప్పంలోనూ ఏర్పాటు చేశామన్నారు.అందరికీ సమానంగా పాలన అందాలంటే వికేంద్రీక రణకు శ్రీకారం చుట్టామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.2356 కోట్లతో పనులు చేపట్టామన్నారు. సామర్థ్య ఆంధ్రా ద్వారా మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామని, మానవ మూలధన అభివృద్ధికి ఐదేళ్లుగా ప్రాధాన్య తాక్రమంలో పెట్టుబడి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ట్యాబ్‌లను అందించడం ద్వారా బోధన, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయన్నారు.నాల్గో తరగతి నుంచి 12వ తరగతి వరకు 34.30లక్షల మంది విద్యార్థులు ప్రతిభావంతులయ్యారు. నాడు నేడు ఐదేళ్లలో 99.81 శాతం పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు అందించబ డ్డాయి. మొత్తం రూ.7,163 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంపూర్ణ పోషణ, గోరుముద్ద పథకాల ద్వారా పోషణ లోపాన్ని 2023 నాటికి 6.84 తగ్గించినట్లు తెలిపారు. విదేశీ విద్యాదీవెన ద్వారా 1,858 మంది విద్యార్థులకు ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకున్నామని బుగ్గన వివరించారు.


## ప్రజలంతా సహకరించాలి..

## ఆర్టీసీని కాపాడుకుందాం.. మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ప్రజలంతా సహకరించాలని, ఆర్టీసి మనందరిది దానిని కాపాడుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ని ముందుకు తీసుకుపోవడం లో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్ లో టిఎస్ఆర్టీసీ కానిస్టేబుల్ ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ పాల్గొన్నారు.ఆర్టీసీ ప్రజల సంస్థ ఇందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికి పైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుల్ లకి నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీ కి పలు సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు.వాటన్నిటిని అదిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పద్నాలుగున్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్ లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుండి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, క్యాబినెట్ సహకారంతో ఏండి మార్గదర్శకంలో ముందుకు పోతున్నామన్నారు.

## బడ్జెట్ లో బిసిలకు రూ.20 వేల కోట్లు ప్రవేశపెట్టాలి: కవిత



వికారాబాద్: ప్రతి ఏడాది బిసిలకు రూ.20 వేల కోట్ల బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ వాళ్లు చెప్పారని, ఇప్పుడు అసెంబ్లీ సమావేశాల్లో ఆ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో బిసి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్‌సి కవిత ఉంటుంది. ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశామని, జాగృతి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నామని, ఉమ్మడి రాష్ట్రంలోనే జాగృతి ఆధ్వర్యంలో 20 వేల మందికి ఉపాధి కల్పించామని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి నుంచి భారత జాగృతిగా మార్చి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని కవిత వివరించారు. ఎప్పుడైతే బిసిలకు న్యాయం జరుగుతుందో అప్పుడే మహిళా రిజర్వేషన్లు అమలవుతాయని, కొత్త ప్రభుత్వం బిసిలకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని, యునైటెడ్ ఫ్రంట్, భారత్ జాగృతి ఆధ్వర్యంలో మూడు డిమాండ్లు చేస్తున్నామని తెలియజేశారు.

## సంపాదకీయం

**గురువారం 08-02-2024**

# రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యథారాజా ..తథా ప్రజ అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిరి లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ది లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన హోదాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగం ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులుగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామిని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యాంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజానికి అవసరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్ధపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది. అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతు న్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.


# అమెరికా రుణం ప్రపంచ వ్రణం

అమెరికాకు అభివృద్ధి చెందిన సంపన్న దేశమని పేరు. ఈ సంపదలో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారం చాలా ఉంది. స్వదేశాల్లో కోట్ల ఖర్చుతో చదువుకొన్న విద్యావంతులు ఉన్నత చదువులకుపోయి అమెరికాకు కోట్లు చెల్లిస్తారు. డాలర్ మారక విలువ పెరగడంతో విద్యార్థులపై ఖర్చు విపరీతంగా పెరుగుతోంది. స్వదేశాల్లో ఉపాధి లేమి, పెరిగిన డాలర్ విలువ, మెరుగైన అమెరికా సామాజిక సౌకర్యాల కారణాలతో ఆ విద్యార్థుల ఉన్నత చదువుల తర్వాత అమెరికాలోనే ఏదో ఒక ఉద్యోగం వెతుక్కోని అక్కడే నిలబడతారు. ఆ దేశ పౌరులుగా స్థిరపడతారు. అమెరికాకు పెట్టుబడి అవసరం లేని, తులనాత్మకంగా తక్కువ జీతాలకు పని చేస్తే, తయారీ మానవ వనరులుగా మారుతారు. స్థానిక రాజకీయాలు, కార్మిక సంఘాల నిరసన ఉద్యమాల్లో తలదూర్చకుండా పొదుపుగా జీవిస్తూ డబ్బు మిగిల్చి అమెరికా ఆర్థిక వ్యవస్థను బలపరుస్తారు. తమ బంధుమిత్రుల అవసరార్థ పర్యటనలతో అమెరికాకు ఆదాయం కల్పిస్తారు. అయినా అమెరికా అన్ని దేశాల అప్పులు తీసుకుంది. ఇండియా లాంటి దేశాలు ఈ ఉన్నత చదువుల మేధావులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదు. కొంత కాలం ఉద్యోగం చేసిన తర్వాత లేదా చదువుల అప్పులు తీరిన తర్వాత స్వదేశానికి తిరిగి రావాలని నియమాలు విధించలేదు. ప్రధాని, నా పాలనలో ఉపాధులు పెంచాను. మేధావులను సవ్యంగా ఉపయోగించుకునే పథకాలు రచించాను. మీకు ఉద్యోగాలకు కొదవ లేదు. ఇండియాకు వచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కండి అనరు. కోడి ఏ దొడ్లో మేసినా నా పెరట్లో గుడ్లు పెడితే చాలన్నట్లు, ఇండియాకు ఆర్థిక సాయం చేయండి. మా పార్టీకి నిధులు ఇవండి. మీ బంధు మిత్రులతో నాకు ఓట్లు వేయించండి అంటారు. సోవియట్ యూనియన్, తూర్పు ఐరోపా సోషలిస్టు దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పేవి. చదువు పూర్తి కాగానే స్వదేశాలకు పోయి తమ దేశాల అభివృద్ధికి పాటు పడాలన్న నియమం విధించింది. అధిక వడ్డీ రేట్లతో అమెరికా రుణ భారం పెరుగుతూనే ఉంది. అమెరికా ఆర్థిక స్థిరత్వ కొనసాగింపు కష్టతరంగా మారుతోంది. అమెరికా ఖజానా శాఖ ఇటీవల ఖజానా అంతర్జాతీయ పెట్టుబడి నివేదికను విడుదల చేసింది. దాని ప్రకారం విదేశీ పెట్టుబడిదారుల వద్ద ఉన్న అమెరికా ఆర్థిక ఒప్పంద పత్రాల (బాండ్ల) మొత్తం 2023 అక్టోబర్‌లో 3,900 కోట్ల డాలర్లు తగ్గి 7.56 లక్షల కోట్ల డాలర్లకు దిగింది. ఈ తగ్గుదల ఆగస్టు నుండి కొనసాగుతోంది. ఈ ఆర్థిక పతన వివరాలు రెండు నెలల నుండి మార్కెట్ తీరును ప్రతిబింబించినప్పటికీ, అమెరికా ఖజానా మార్కెట్‌లో బాండ్లు ఎక్కువగా జారీ అవుతున్నాయని కొందరి విశ్లేషకుల అభిప్రాయం. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గలేదు, పెరుగుతున్నాయి. ఈ విధంగా అందించిన సంస్థలు ఎగవేతదారులుగా మారే ప్రమాదం పెరుగుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి 2023 అక్టోబర్‌లో హెచ్చరించింది. ఆర్థిక వృద్ధి ఊపు లేకపోవడం, అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన ప్రభుత్వ లోటు నిష్పత్తి కారణంగా అమెరికాకు అప్పుల అవసరం పెరిగింది. ఫలితంగా అప్పుల సేకరణ, రుణ పత్రాల జారీలను ఆపడం కష్టతరమైంది. దాని జాతీయ రుణాలు రోజురోజుకూ పెరగడానికి ఈ పరిస్థితులే కారణం. అదే సమయంలో, సమాఖ్య సంక్షేమ మూలనిధి (ఫెడరల్ రిజర్వ్) 11 రెట్లు వడ్డీ రేటును పెంచింది. దానితో అమెరికా సమాఖ్య వడ్డీ రేటు 5.25% నుండి 5.5 శాతం పెరిగింది. దీంతో బ్యాంకులు, పెన్షన్ సంస్థలు, ఇతర సంస్థాగత పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక అమెరికా బాండ్ల నిర్వహణ తక్కువ లాభదాయకంగా మారింది. 2023 ఆర్థిక సంవత్సరానికి



అమెరికా బడ్జెట్ లోటు 1.70 లక్షల కోట్ల డాలర్లు. అంటే ఏడాదికి 32 వేల కోట్ల డాలర్లు లేదా 23 శాతం పెరిగింది. ఆర్థిక లోటు, బాండ్ల జారీ, అమెరికా వడ్డీ చెల్లింపులు, మరింత పెద్ద ఆర్థిక లోటు అనే విష వలయంలోకి పీకల లోతు కూరుకుపోయిందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచ వాణిజ్య, బ్యాంకుల విదేశీ మారక నిల్వలు, ప్రపంచ రుణ మదింపు, మూలధన ప్రవాహాలలో అమెరికా డాలర్ ఇప్పటికీ ఆధిపత్యం కేంద్ర ఆక్రమించింది. అయితే అమెరికా ప్రభుత్వం డాలర్ స్థిరస్థితిని దుర్వినియోగం చేస్తోంది. డాలర్ పలుకుబడిని స్వప్రయోజనాలకు ఎక్కువగా వాడుకుంటోంది. అమెరికా దుష్ప్రవర్తన ప్రపంచ దేశాల్లో అమెరికా పట్ల అపనమ్మకాన్ని పెంచింది. ప్రత్యామ్నాయ అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థను వెతుక్కునే స్థితికి వాటిని నెట్టింది. కొంతమంది విదేశీ పెట్టుబడిదారులు ప్రధానంగా జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఫ్రాన్స్ అమెరికా దేశాలు ఈ ఏడాది అమెరికా ఖజానాతో లావాదేవీలను పెంచుకున్నప్పటికీ ఎక్కువ దేశాలు అమెరికా ఖజానాలో తమ ఆర్థిక పెట్టుబళ్ళను తగ్గించుకుంటూనే ఉన్నాయి. మొదట్లోనే హెచ్చరిక. ఆ సమయంలో అమెరికా అప్పు 31.4 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. కానీ ఒక సంవత్సరం కంటే తక్కువ సమయంలో అది 33.94 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. 29 డిసెంబర్ 2023 నాటికి 34 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. అమెరికా అప్పులున్న మొదటి 5 దేశాలు: జపాన్ 1,09,820 కోట్ల డాలర్లు (మొత్తం అప్పులో 14.52%), చైనా 76,960 కోట్ల డాలర్లు (మొత్తం అప్పులో 10.17%), ఇంగ్లండ్ 69,300 కోట్ల డాలర్లు (మొత్తం రుణంలో 9.16%),లక్ 4,5 కోట్ల డాలర్లు ), కేమన్ ద్వీపాలు 32,380 కోట్ల డాలర్లు (మొత్తం అప్పులో 4.28%). అమెరికా ఆర్థిక వ్యవస్థ నియమాల ప్రకారం అది ఏ దేశం అయినా అప్పు తీసుకోవచ్చు. అంటే రుణ పత్రాలు అమ్మవచ్చు. అందుకే తన వాణిజ్య, సాంకేతిక, ఉత్పత్తి రంగాల శత్రువైన చైనా నుండి కూడా అప్పు తీసుకుంది. అమెరికా మన దేశానికి కూడా 21,600 కోట్ల డాలర్ల అప్పు ఉంది. ఈ రుణ విస్తరణ రేటు అమెరికాతో పాటు, ఇతర ప్రపంచాన్ని భారీ ప్రమాదంలో పడేస్తోంది. ప్రపంచ వాణిజ్య పోటీలో పెట్టుబడిదారి తత్వంతో నడుస్తున్న కమ్యూనిస్టుల పాలనలో చైనా, సోవియట్ యూనియన్ సోషలిస్టు పంథాను సంతరించుకోని పూర్వ పోలీసు అధికారి పాలనలో కొనసాగుతున్న రష్యా, అమెరికా సామ్రాజ్యవాదాన్ని అడ్డుకుంటున్నాయి. డాలర్ ఆధిపత్యాన్ని అరికట్టడంలో అవి మరింత చురుకుగా పని చేయాలి. పూర్వ సమసమాజ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, పేద దేశాలు, భారత్ ఈ చర్యల్లో సహకరించాలి. అమెరికా డాలర్ ఆధిపత్య పతనంతోనే ప్రపంచ ప్రగతి సాధ్యం.

# పాకిస్థాన్‌లో ప్రజలు,బ్యాంకులను ముంచిన కంపెనీకి మూసీ ప్రాజెక్టు..?



హైదరాబాద్, పాకిస్థాన్‌లో కొన్ని వేల కోట్ల రూపాయల మోసాలకు, హవాలా కుంభకోణాలకు గురైన సింగపూర్‌కు చెందిన మెయిన్‌హార్ట్ సంస్థ హైదరాబాద్‌లో మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైన సంస్థ సీఈవో ఒమర్ షెహజాద్ తమ గ్రూప్ చేపట్టిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు తమ ఆసక్తిని వ్యక్తపరిచారు. అంతర్జాతీయంగా నేర చరిత్ర కలిగిన ఓ సంస్థ హైదరాబాద్‌లో ఓ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకురావడం, ఆ సంస్థ ప్రతినిధులతో స్వయంగా ముఖ్యమంత్రి సమావేశం కావడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సింగపూర్ కంపెనీలను పట్టుకున్నవారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో అమరావతిని సింగపూర్‌లో అభివృద్ధి చేస్తానని చంద్రబాబునాయుడు ఆ దేశపు కంపెనీని ఆహ్వానించి హడావుడి చేసిన సంగతి తెలిసిందే. కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసిన అనంతరం ఆ కంపెనీ చేతులెత్తేయటం.. అమరావతి పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోవడమూ మనకు అనుభవమే.

పాక్ వదిలి పారిపోయిన మెయిన్‌హార్ట్

హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు చేపట్టేందుకు ముందుకొచ్చిన మెయిన్‌హార్ట్ సంస్థకు పాకిస్థాన్‌లో ఎంతో ఘనమైన నేరచరిత్ర ఉంది. ఆ కంపెనీ చేసిన మోసాలు ఇంటర్నెట్‌లో పుంఖానుపుంఖాలుగా లభ్యమవుతున్నాయి. ఈ కంపెనీ పాక్ ప్రభుత్వాన్ని, ప్రజలను వేల కోట్ల రూపాయల మేర మోసం చేసింది. దీంతో కంపెనీ యజమాని నసీం షెహజాద్, ఆయన కొడుకు, కంపెనీ సీఈవో ఒమర్ షెహజాద్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఓ రెసిడెన్షియల్ ప్రాజెక్టులో స్థానిక ప్రైవేటు బ్యాంకుతో కలిసి వేల కోట్ల రూపాయల మేర ఇండ్ల కొనుగోలుదారులను మోసం చేసినట్టు ఓ కేసు నమోదైంది. మెయిన్‌హార్ట్ సంస్థ 300 కోట్ల మేర హవాలా కుంభకోణానికి కనిపించింది మరో అభియోగం నమోదైంది. క్రీక్' ప్రాజెక్టు పేరుతో పాకిస్థాన్‌లోని మరో ప్రాంతంలో కొనుగోలుదారుల నుంచి అడ్వాన్స్‌లు, ఈఎంఐల పేరిట వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసినట్టు మరో కేసు ఉంది. ఈ కేసులో ఇద్దరు బ్యాంకర్లు కూడా నిందితులుగా ఉన్నారు. నసీం షెహజాద్, ఒమర్ షెహజాద్‌లు విడిచి దేశం పారిపోయిన నేరగాళ్లుగా పాక్ ప్రభుత్వం గత నవంబర్‌లో ప్రకటించింది. వీరు పాకిస్థాన్‌లో తమ కార్యకలాపాలను నిలిపివేశారు. అక్కడి ప్రభుత్వం వీరిపై కఠిన చర్యలకు ఉపక్రమించింది.

మెయిన్‌హార్ట్ నుంచి నమూనాలుకోరిన సీఎం

మెహార్ట్ ప్రతినిధులు హైదరాబాద్ వచ్చారని తెలియగానే.. ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాంధీభవన్‌లో హడావుడిగా ముగించుకొని వచ్చి సచివాలయంలో వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని సీఎం ఆ కంపెనీ హైదరాబాద్‌కు సూచించారు. అవుటర్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, నగరం చుట్టూ ఏర్పాటయ్యే రైలు మార్గం విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెప్‌మెంట్ నమూనాలను రూపొందించాలని సూచించారు. ఒకవేళ ఆ కంపెనీ డిజైన్ నమూనాలు ప్రభుత్వ పెద్దలకు నచ్చితే మూసీ ప్రాజెక్టును ఆ సంస్థకు అప్పగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పొరుగుదేశంలో ఎన్నో మోసాలు, కుంభకోణాలకు దానిని అందించిన సంస్థ గురించి తెలుసుకోకుండానే అధికారులు, ప్రభుత్వ పెద్దలు హైదరాబాద్‌కు ఆహ్వానించారా? లేక పాకిస్తాన్‌లో జరిగిన మోసాలను ఇక్కడ అనుమతించండి.. ప్రజా ధనాన్ని కొల్లగొట్టి వాటాలను పంచుకోవాలన్న ఉద్దేశం ఏమైనా ఉందా? అంటూ పరిశీలకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరిలో ముఖ్యమంత్రితోపాటు సీఎస్ శాంతికుమారి, ముఖ్యకార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండీఏ జైంట్ కమిషనర్, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలి ఉన్నారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్,హైదరాబాద్‌లో మరోసారి పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. పంజాగుట్టలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్‌ను నార్కొటిక్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి పెద్దమొత్తంలో హెరాయిన్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గోవా కేంద్రంగా డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ దేశస్థుడు స్టాన్లీని ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ వద్ద అరెస్టు చేసినట్లు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా అతడి వద్ద చాలా మంది డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. అతని వద్ద లభించిన కోట్ల విలువైన డ్రగ్స్, తొమ్మిది మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని వెల్లడించారు. 2015లో కూడా నార్కొటిక్స్ బ్యూరో అధికారులకు పట్టుబడ్డాడని చెప్పారు.

# మొక్కుబడి ప్రసంగాలతో లాభం లేదు

న్యూఢిల్లీ,ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయమే అయినా రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉంటుంది. నిజానికి ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రాష్ట్రపతి చదువుతారు. అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ ప్రసంగాలు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తయారుచేసిన ప్రసంగ పాఠాలను చదువు తారు. అయితే రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ సందర్భంగా ఏదైనా అభ్యంతరాలు చెప్పిన సందర్భం బహు అరుదు. ఆత్మవిమర్శ చేసుకుని ప్రసంగాన్ని రూపొందించి ఉంటే ఇలా జరిగేది కాదు. అనేకానేక సమస్యల ను ప్రస్తావిస్తూ..పరిష్కరించిన వాటి గురించి ప్రసంగంలో ప్రస్తావించి ఉంటే హుందాగా ఉండేది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే. కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థయిర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఇందులో చోటుచేసుకుని ఉండాల్సింది. కాని ఏటా రాష్ట్రపతి, గవర్నర్ ప్రసంగాల్లో అలాంటి మార్పులు కానరావడం లేదు. ప్రభుత్వాలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయిన ప్రజంగాల్లో చెప్పిస్తున్నారు. ఇందుకు రాష్ట్రపతి, గవర్నర్లను తప్పు పట్టాల్సింది లేదు. ఎందుకంటే ఏ ప్రభుత్వం ఉంటే వారు రాసిచ్చిన ప్రసంగం మాత్రమే వారు చదువుతారు. సొంతంగా చేసిన ప్రంగంకాదు కనుక తప్పు పట్టడానికి లేదు. ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రతిపక్షాలు ఎంత నిరసన వ్యక్తం చేసినా పార్లమెంట్‌లో సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అటు ప్రభుత్వ పక్షాన, ఇటు ప్రతిపక్షాల తరపున సమర్థంగా మాట్లాడే నేతలు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఆర్థిక సర్వేలోనే ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిపోతున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీనిపై చర్చించి ముందుకు సాగే ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం, వారు గందరగోళం సృష్టిస్తే నెపం వారిమీదకు నెట్టివేసి తమ ఇష్టారాజ్యంగా బిల్లులను ఆమోదింప చేసుకోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది.

# దేశంలో భయపెడుతున్న మంకీ ఫీవర్ కేసులు

న్యూఢిల్లీ,దేశంలో మంకీ ఫీవర్ కేసులు భయపెడుతున్నాయి. మంకీ ఫీవర్ దేశంలోని కర్నాటక, మహారాష్ట్ర, గోవాలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. మంకీ ఫీవర్ కొన్ని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు తెలిపారు. ముఖ్యంగా కర్నాటకలో భారీగా పెరుగుతున్న మంకీ ఫీవర్ కేసులతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఉత్తర కన్నడ జిల్లాలో మంకీ ఫీవర్ వేగంగా విస్తరిస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించారు. ఇప్పటికే 31 మందికి ఈ వ్యాధి సోకింది. 12 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా 19మంది ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వ్యాధి సోకిన వారి పరిస్థితి నిలకడగానే ఉంది.. ఎవరికి సీరియస్‌గా లేదని చెప్పారు అధికారులు. క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్ (%ఖఫీణ%)గా పిలుస్తున్న మంకీ ఫీవర్ తొలి కేసు జనవరి 16న నమోదైంది. ఇది ముఖ్యంగా జంతవుల నుంచి మనుషలకు సోకుతుంది. కోతుల్లో కనిపించే పేలు మనుషలను కాటు వేయడం ద్వారా ఇది మనుషలకు సోకుతున్నట్లు వైద్యులు గుర్తించారు. కేఎఫ్‌తో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంకీ ఫీవర్‌తో ఒక్కసారిగా ఆకస్మికంగా జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట తదితర లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెప్పారు. వ్యాధి తీవ్రత పెరుగుతున్న సమయంలో వాంతులు, మోషన్స్ తదితర సమస్యలుంటాయని తెలిపారు. మంకీ ఫీవర్ తీవ్రమైన సందర్భాల్లో ముక్కు నుంచి రక్తస్రావం, చిగుళ్ల నుంచి రక్తస్రావం జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెప్పారు. కొందరు వ్యక్తుల్లో వణుకు, అసాధారణంగా నడక, మానసిక గందరగోళం, కొత్తగా నాడీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మంకీ ఫీవర్ బారినపడిన సమయంలో లక్షణాలు ముందుగానే గుర్తించి సరైన చికిత్స సరైన చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే కేఎఫ్‌డీకి నిర్ధిష్టంగా చికిత్స ఏమీ లేదు. మంకీ ఫీవర్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వ్యక్తులంతా పేల బారినపడకుండా ఉండేందుకు ఒంటిని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఉపాధి బిల్లుల మంజూరులో నిర్లక్ష్యం

నిజామాబాద్,ఉపాధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులో ఆలస్యం కారణంగా గ్రామాల్లో కూలీలు పనులకు రావడానికి ఇష్టపడడం లేదు. వారానికి ఒకసారి కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం మూలంగా నెలలతరబడి ఈ పనులకు వెళు న్న కూలీలు వేతనాలు కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. దీంతో చాలా మంది ఈ పనులపై అనాసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా చాలా గ్రామాల్లో పనులు చేపట్టేందుకు అనువైన వాతావరణం ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం ఫలితంగా పనులు కొనసాగడం లేదు. కేవలం వేసవిలో మాత్రమే ఈ పనులను చేపడుతున్నారు. పలురకాల పనులు చేయించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. చాలా చోట్ల అమలు కావడం లేదు. కొన్ని చోట్ల సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ కనబర్చి ఈ పనులను చేపడుతు న్నారు. ఫలితంగా పల్లెల్లో కూలీ పనులు లభించక పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సివస్తోంది. పల్లెలో అనేకమంది పేదలు కూలీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ పనులతో పాటు ప్రస్తుత ఉపాధిహామీ పథకంపైనే నమ్మకం పెట్టుకున్నారు. ఉదయం పూట ఈ పనులకు వెళ్లిన తర్వాత మళ్లీ వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. దీంతో పేదలకు ఈ ఉపాధి డబ్బులు ఆర్థికంగా చేదోడుగా నిలుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశం నిర్వహిస్తే ఇరు శాఖల అధికారుల మధ్య సమన్వయం కుదిరే అవకాశముంది. గ్రామాల్లో అవసరమైన పనుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో కసరత్తు చేసి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. నిజంగానే అలాచేసివుంటే ఉపాధిహామీ పథకంలో అనుసంధానించిన ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మరింత మెరుగైన పనితీరుకు ఆస్కారం ఏర్పడేది. నిజానికి ఇదంతా ఓ గందరగోళ వ్యవహారంగా ఉంది.

# టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

హైదరాబాద్,తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న 'టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్‌గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది. ఇతర ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా..ఉన్నాయి..టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరగనుంది. బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ లా సెట్ 2024 పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా అదేరోజు నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్దేశించిన 'టీఎస్ ఐసెట్' ప్రవేశ పరీక్షను జూన్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టు జరగనుంది. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ పరీక్ష నిర్వహించనుంది. బీపీఈడీ, డీపీఈడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ పీఈసెట్' పరీక్షను జూన్ 10 నుంచి 13 మధ్య నిర్వహించ నున్నారు. శాతవాహన యూనివర్సిటీ పరీక్ష నిర్వహణ బాధ్యతలు చేపట్టింది.

# 'తూర్పు'పైనే దృష్టి...

కాకినాడ: రాష్ట్రంలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉన్న జిల్లాతో ఉమ్మడి తూర్పుగోదావరిపైనే అన్ని పార్టీలు దృష్టి పెట్టాయి. ఈ జిల్లాలో అధిక స్థానాలు సాధించిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకుంటుందనే సెంటిమెంట్ కూడా పార్టీల్లో ఎక్కువగా ఉంది. దీంతో, 'తూర్పు'లో ఎక్కువ స్థానాలు సాధించేందుకు పార్టీల కసరత్తులు ప్రారంభమయ్యాయి. అధికార పార్టీ కసరత్తులు ఇప్పటికే పూర్తి కావొస్తున్నాయి. ఇప్పుడు టిడిపి-జనసేన పార్టీ కూటమి కూడా దృష్టి సారించింది. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండు రోజులుగా చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ స్థానాలను జనసేన పార్టీ ఇక్కడి నుంచే ఆశిస్తోంది. 2019 ఎన్నికల్లో అత్యధికంగా 14 శాతం ఓట్లు ఆ పార్టీకి ఈ జిల్లాలో వచ్చాయి. ఈసారి కూడా ఆ పార్టీ 'తూర్పు'పై ఆశలు పెట్టుకుంది. గతంలో జనసేన పార్టీకి దక్కిన ఏకైక స్థానం రాజోలు సైతం ఈ జిల్లా కావడంతో, ఈసారి దానికి తోడు మరిన్ని సీట్లు కైవసం చేసుకోవాలని చూస్తోంది. దానికనుగుణంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దాదాపు అర డజనుకుపైగా సీట్లను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి కేటాయించాలని టిడిపి ముందు ప్రతిపాదించినట్లు ప్రచారం సాగుతోంది.

జనసేన ఆశిస్తున్న స్థానాలు ఇవేనా?

జనసేన పార్టీ ఉమ్మడిగోదావరి జిల్లా నుంచి ఆశిస్తున్న సీట్లలో ప్రధానంగా రాజోలు, పిఠాపురం, రాజానగరం ఇప్పటికే అధికారికంగా ప్రకటన. వీటికి తోడు కాకినాడ రూరల్, పిఠాపురం, రాజమహేంద్రవరం రూరల్, ముమ్మిడివరం వంటి సీట్లు ఈ జాబితాలో ఉన్నాయి. కొత్తపేట, రామచంద్రపురం వంటి స్థానాల్లో జనసేన పార్టీ ఆశావహులు చురుగ్గా కదులుతున్నారు. అమలాపురం, కాకినాడ ఎంపీ సీట్లను కూడా జనసేన పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ జనసేన పార్టీకి వేటిని కేటాయిస్తారనే దానిపై ఇప్పటి వరకు స్పష్టతకు రాలేదు. టిక్కెట్లు ఇంకా కేటాయించకపోయినా పిఠాపురం, రాజోలు, రాజానగరం నియోజకవర్గాల్లో జనసేన పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

టిడిపి సహకరిస్తుందా?

జనసేన అడుగుతున్న స్థానాల్లో టిడిపికీ బలమైన అభ్యర్థులు ఉన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే, నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఈ సీనియర్ లక్షణాలను వదిలే ప్రసక్తి లేదని చెబుతున్నారు. తాను రాజమండ్రి రూరల్‌ను ఖాళీ చేయాలంటే రాజమండ్రి సిటీ ఇవ్వాలనే ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. దీంతో, రాజమహేంద్రవరం రూరల్ సీటు కేటాయింపు టిడిపికి కత్తిమీద సాముల మారింది. పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ చురుగ్గా ఎన్నికల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే సమావేశాలు నిర్వహించి స్థానికతను ఆయన తెరపైకి తెచ్చారు. స్థానికేతరుడు అని జనసేన పార్టీ అభ్యర్థిపై వ్యతిరేకత పెంచే ప్రయత్నం కూడా ఆయన కారణంగా ఉంది. ఇక్కడ సీటు జనసేన పార్టీకి కేటాయిస్తే గతంలో వర్మ రెబల్‌గా బరిలో దిగే అవకాశం లేకపోలేదు. 2019లో జనసేన పార్టీ అభ్యర్థిగా తొలి స్థానం ప్రకటించిన ముమ్మిడివరం. ఈసారి కూడా జనసేన అభ్యర్థిగా అక్కడ నుంచి పితాని బాలకృష్ణ బరిలో ఉండే అవకాశం ఉంది. అయితే, ఇక్కడ టిడిపి నుంచి మాజీ ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు పోటీకి రెడీగా ఉన్నారు. జిల్లాలో క్షత్రియులకు కచ్చితంగా సీట్లు కేటాయించాల్సి వస్తే పిఠాపురం, ముమ్మిడివరం మాత్రమే టిడిపికి ఆప్షన్లుగా ఉన్నాయి. రాజోలులో ప్రస్తుతానికి జనసేన పార్టీకి లైన్ క్లియర్‌గా టిడిపి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అనుయాయుల సహకారంపై అనుమానాలు ఉన్నాయి. సూర్యారావు ఇప్పటికే తన వ్యతిరేకతను వ్యక్తం చేశారు. రాజానగరంలో ఇప్పటికే ఆ సీటును జనసేన పార్టీకి కేటాయించడంతో టిడిపి శ్రేణులు 'రా... కదలిరా' సభలో చంద్రబాబు ముందే వ్యతిరేకత వ్యక్తం చేశారు. చంద్రబాబు వాహనాన్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేశాయి. దీనితో, ఇక్కడ టిడిపి శ్రేణులు ఏ మేరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది. కాకినాడ రూరల్‌లో జనసేన పార్టీ నాయకుడు పంతం నానాజీకి టిడిపి నాయకులు సహకారం అందించడం లేదు. పొత్తులో ఆ సీటు జనసేన పార్టీకి కేటాయిస్తే టిడిపి సహకారం అనుమానమే.

# వారసత్వ ఉద్యోగాల్లో నిబంధనలు వద్దు

ఆదిలాబాద్, సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న సంవత్సరం కాలం ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వారసత్వ ఉద్యోగాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# లక్ష్యం 15...



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు గుర్రాల ఎంపికపై కసరత్తు ప్రారంభమైంది. దీనికి సంబంధించి మంగళవారం సాయంత్రం గాంధీ భవన్‌లో టిపిసిసి ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ (పిఇసి) సమావేశం జరిగింది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు, సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ హరీష్ చౌదరి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పి ఐసి సభ్యులు ఉన్నారు. వీరంతా లోక్‌సభ అ భ్యర్థుల ఎంపికపై చర్చించారు. పార్లమెంట్ అభ్యర్థి టికెట్ కోసం ఇప్పటికే 309 మంది దరఖా స్తు చేసుకోగా కమిటీ సభ్యులు ఒక్కో పార్లమెంట్ సీటుకు ప్రాధాన్యత ప్రకారం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఓటు వేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. వడపోత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల వారీగా ముగ్గురు లే దా ఐదుగురు ప్రధాన నేతల పేర్లను పరిశీలించి, అర్హులైన వారిని ఈ కమిటీ ఎంపిక చేయాలి. అదే విధంగా పార్టీ ఎన్నికల కార్యాచరణపైనా ఈ భేటీలో చర్చించినట్లుగా తెలిసింది. ఇతర పార్టీల నుం చి వచ్చే వారిని పార్టీలోకి ఈ సమావేశంలో తీర్మానించారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ విషయంలో పార్టీ ముఖ్య నేతలు అస్సలు తగ్గొద్దంటూ సభ్యులకు సిఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. దీంతోపాటు గోదావరి, కృష్ణాకు సంబంధించిన ప్రాజెక్టులకు సంబంధించిన బిఆర్ఎస్ నేతలు తెరపైకి తీసుకొచ్చి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పక్కదారి పట్టిస్తున్నారన్న ఈ కార్యక్రమం కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభ్యులకు సూచించినట్లు తెలిసింది. కాళేశ్వరం కుంగిపోవడాన్ని సీరియస్‌గా, ఆ ప్రాజెక్టులో జరిగిన అవినీతి గురించి పూర్తి వివరాలను ప్రజలకు తెలియచెబితే బాగుంటుందని పార్టీ నేతలకు సిఎం రేవంత్ సూచించినట్లు సమాచారం. 2 లక్షల మందితో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో సభ పెట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా ఈ సభకు పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీని పిలవాలని నిర్ణయించినట్లు తెలిసింది. కష్టపడి 15 సీట్లకు తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవడానికి కృషి చేయాలని రేవంత్ సభ్యులకు సూచించినట్లు సమాచారం. దీంతోపాటు కులగణన చేయాలని నిర్ణయించడంపై కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఇక ఫామ్‌లో ఓసి స్థానంలో రెడ్డి, వెలమ, కమ్మ ఉండగా, బిసి స్థానంలో కొన్ని కులాల పేర్లు ఉండటం వల్ల దరఖాస్తు చేసుకున్న వారు ఇబ్బందులు పడ్డారని అలా కాకుండా ఓబీసీ అని పెడితే బాగుండదని, దీనిని ఓబీసీలోని మిగతా కులాలు అభ్యంతరం తెలుపుతున్నాయని విహెచ్ సూచించినట్లు తెలిసింది. దరఖాస్తు ఫాంలో ఓబిసి అని పెడితే నియోజకవర్గాల వారిగా ఓబిసిల సంఖ్య తెలిసేదని ఆయన సూచించినట్లుగా సమాచారం.

సోనియా పోటీలో నిలబెట్టాలని ఏకవాక్య తీర్మానం

ముందుగా తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ ఏక వాక్య తీర్మానం చేసింది. 17 పార్లమెంట్ స్థానాల కోసం 309 మంది ఆశావహుల పేర్లతో 32 పేజీల బుక్‌లెట్‌ను గాంధీ భవన్ సిబ్బంది పిఇసి సభ్యులకు అందించారు. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సభ్యులు ఇష్టం ఉన్న ఆశావహుల ముగ్గురు పేర్లను బుక్‌లెట్‌లో టిక్ చేసి ఒక్కో వివరాలను సీల్డ్ కవర్‌లో పెట్టి నేడు మధ్యాహ్నం గాంధీభవన్‌లో ఈ సమావేశం నిర్ణయించింది. ఒక్కో పార్లమెంట్ స్థానం నుంచి ముగ్గురు నుంచి ఐదుగురి మధ్యే ప్రధాన పోటీ నెలకొందని కాంగ్రెస్ పార్టీలు తెలిపాయి.

మహబూబాబాద్ సీటు కోసం 47 మంది దరఖాస్తు చేసుకున్నారు

దరఖాస్తు చేసుకున్న వారిలో పార్టీ నాయకులతో పాటు అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. కొందరు అధికారులుగా కొనసాగుతూనే ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా మరికొందరు పదవీ విరమణ పొందిన అధికారులు సైతం దరఖాస్తు చేసుకోవడం విశేషం. పదిహేడు నియోజకవర్గాలకు సగటున ఒక్కో స్థానానికి 18 మందికి పైగా కాంగ్రెస్‌లో టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఇందులో అత్యధికంగా ఎస్టీ రిజర్వు స్థానమైన మహబూబాబాద్ నుంచి 47 మంది దరఖాస్తు చేసుకోగా, వరంగల్ టికెట్ కోసం 40 మంది, పెద్దపల్లి నియోజకవర్గానికి 29 మంది, భువనగిరి నుంచి 28 మంది దరఖాస్తు చేసుకున్నారు. అతి తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాల్లో మహబూబ్‌నగర్ కోసం కేవలం నలుగురు మాత్రమే ముందుకు రాగా జహీరాబాద్ నుంచి ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. సికింద్రాబాద్ నుంచి కోదండరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఫిరోజా?న్, చార్టెడ్ అకౌంటెంట్ వేణుగోపాలస్వామి దరఖాస్తు చేసుకున్నారు. నల్గొండ నుంచి పటేల్ రమేష్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సర్వోత్తమరెడ్డి, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, బండ్రు శోభారాణి, డాక్టర్ సూర్య పవన్‌రెడ్డి, కైలాస్ నేత, బండి సుధాకర్‌లు అర్జీ పెట్టుకున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, మందా జగన్నాథం, చారకొండ వెంకటేష్, సంపత్‌కుమార్, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, ఎ.చంద్రశేఖర్, పెరికి శ్యామ్, మెదక్ నుంచి ఎం.భవానిరెడ్డి శ్రీకాంత్, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే చేవెళ్ల నుంచి భీం భరత్, చిగురింత పారిజాతరెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి నుంచి సినీ నిర్మాత బండ్ల గణేష్, హరివర్ధన్ రెడ్డి, సర్వే సత్యనారాయణ జహీరాబాద్ నుంచి సురేష్ షట్కర్, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఇరవత్రి అనిల్‌కటారెడ్డి కుమార్, కరీంనగర్ నుంచి ప్రవీణ్ భాస్కర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి. మృత్యుంజయం, రుద్ర సంతోష్‌లు టికెట్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ నుంచి సిరిసిల్ల రాజయ్య, హరికోట్ల రవి, ఖమ్మం నుంచి మల్లు నందిని, రేణుకాచౌదరి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత విహెచ్‌లు దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్ నగర్ నుంచి చల్లా వంశీచందర్ రెడ్డి , సీతాదయాకర్ రెడ్డి, ఆదిలాబాద్ నుంచి నరేశ్ జాదవ్, మహబూబాబాద్ నుంచి బలరాంనాయక్, కెసి రాంనాయక్‌లు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. హైదరాబాద్ (జనరల్) పార్లమెంట్ స్థానం నుంచి సముల్లా, సూరం దినేష్, ఆనంద్ రావులు పోటీ పడుతున్నారు.

# ఉపాధిపై సమన్వయ లోపం !

గ్రామీణ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు లేకుండానే కేంద్ర,రాష్ట్రాల పాలన సాగుతోంది. గ్రామాలను పరిపుష్టం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగాల కల్పన అన్నది జరగడం లేదు. దీంతో పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. అయినా దీనిని పట్టించుకోవడం లేదు. వ్యవసాయాధారిత పనులకు కూలీల కొరత ఏర్పడుతోంది. నీరుగారుతున్న ఉపాధిహామీ పథకం ప్రగతి వైపు పరుగెత్తేలా చేస్తేనే.. గ్రామాల్లో అభివృద్ధి సాకారం కానుంది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో నిధులకు కోత విధించారు. మొత్తంగా దీనిని ఎత్తి వేస్తారన్న ప్రచారం సాగుతోంది. ఉపాధికి నిధులు తగ్గించడంపై అన్నిపార్టీల వారు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధిని మరింత పటిష్టంగా అమలు చేసి గ్రామాల అభివృద్ధి దోహద పడాల్సి ఉంది. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం కాగలదు. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించడానికి నిధులను ఉపయోగించాల్సి ఉంది. అన్ని గ్రామాలకు కచ్చితంగా బీటీరోడ్లు ఉండేలా రహదారుల వ్యవస్థను నిర్మించాలి. గ్రామాల్లో జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. పనులు జరుగుతున్నాయా లేదా అన్నది సమీక్షించాలి. నిధులు దుర్వినియోగం కాకాకుండా ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా చూసుకోవాలి. ఇలా చేస్తూ పోతే కొంతకాలానికైనా అభివృద్ధి కళ్లకు కనిపి స్తుందనడంలో సందేహం లేదు. ఓ పక్క గ్రామాల్లో కూలీ దొరక్క అల్లాడుతున్న పేదలకు నిరాశను మిగిలిస్తోంది. కూలీ దొరకడం లేదని కూలీలు అంటున్నారు. కూలీలు దొరక్క అసవ్ధలు పడుతున్నామని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా ఇదే బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి వీరంతా ఏమవుతున్నారు. ఎక్కడ లోపం ఉంది. ఎక్కడ సమన్వయం లోపించింది. అన్నదే అంతుచిక్కని వ్యవహారంగా ఉంది. ప్రధానంగా కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం కుదరడం లేదు. పనుల విషయంలో ప్రణాళికలు లేవు. వేలాది కోట్లు ఉపాధిహామీలో వెచ్చిస్తున్నా బూడిదలో పోసిన పన్నీరులా తయారయ్యింది. గ్రామాల్లో పనులు దొరక్క.. చేతిలో డబ్బులు లేక..నిత్యావసర సరకులు కొనలేక ఇబ్బందులు పడుతున్న అనేకమంది పేదలకు పనులు కల్పించి ఆర్థిక భరోసా అందించాలనే ఉద్దేశంతో కేందప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో కొన్ని పనులకే పరిమితమైన ఈ పథకం.. 52రకాల పనులకు ఈ పథకాన్ని వర్తింపజేసింది. గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం చేపడుతున్న పనులు, వ్యవసాయ బావుల నిర్మాణం, ఇంకుడుగుంతలు, మట్టికట్టలు, బావుల పూడికతీత, నాడేపు కంపోస్టు, వర్మీకంపోస్టు నిర్మాణాలు, వంట గదులు, పాఠశాలల మరుగుదొడ్లు, శ్మశానవాటికలు తదితర వాటిని చేపట్టాల్సి ఉంది. పనులు చాలా ఉన్నప్పటికీ.. వాటిని చేయించడంలో గ్రామీణ స్థాయిలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తు న్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దంన్నర దాటినా ఇంతకాలం ఉపాధి పనులను చూస్తే బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోంది. ఉపాధి హామీని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునే వెసులుబాటు ఉండాలి. ఆస్తులను సృష్టించేలా కార్యక్రమాలు ఉండాలి. నిధులను సంపూర్ణంగా వినియోగించుకునేలా ఉండాలి. అలాగే ఆయా రాష్ట్రాల సలహాలు తీసుకుని..వారి స్వేచ్ఛమేరకు ఉపాధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. గ్రామాల్లో హరితహారం, వైకుంఠ ధామాలు, చెరువుల పునరుద్దరణ, గ్రామీణ రోడ్లు, పేదలకు ఇంటి నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు,రైతులకు కల్లాల నిర్మాణం



..ఇలా అనేకానేక పనులను గుర్తించాలి. ముందుగా రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా ఏయే పనులు చేపట్టవచ్చో కేంద్రం రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించుకోవాలి. సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వడం ద్వారా దీనిని గ్రామాల అభవృద్ధికి మూలకేంద్రం చేయాల్సి ఉంది.. వారంతా ఉపాధి పథకం,నిధులు, వినియోగంపై తెలుసుకుని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునే ప్రణాళికలు సిద్దం చేయాలి. అప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పట్టాలకు ఎక్కుతుంది. నరేగా నిధులతోపాటు రాష్ట్ర బడ్జెట్ నిధులు, ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఉపయోగించుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి. నరేగా పథకం కింద కేంద్రం రాష్ట్రానికి ఎంత మొత్తంలో డబ్బులు ఇస్తుందో అంతే మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చేయాలి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే నరేగా పనులు జరుగాలి. హరితహారం, శ్మశానవాటికల నిర్మాణం, గ్రామీణ రోడ్లు, రైతులకు కల్లాలు,చెరువుల పునరుద్దరణ వంటివన్నీ నిర్మాణం చేయాలి. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి, రక్షించాలి. గుంతలు తవ్వడానికి, నీళ్లు పోయడానికి, ఇతరత్రా పనులకు ఉపాధి నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి. అటవీశాఖ అధికారుల సలహాలు, సాంకేతిక సహకారంతో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. . మొక్కలు పెట్టడం, వాటిని రక్షించడం లాంటి బాధ్యతలు గ్రామ పంచాయతీలు చేపట్టాలన్న సూచనలు సర్పంచ్‌లకు స్ఫూర్తి కావాలి. ఎందరో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందారు. వారందరికి నిధులకు ఇబ్బంది లేకుండా ఉపాధి జోడింపు కావాలి. ఇకపోతే రహదారులు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ లేని గ్రామాలు ఉన్నాయి. అలాంటి గ్రామాల సర్పంచ్‌లు చొరవ తీసుకుని ముందుకు సాగాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. దరిమిలా వీరంతా తమ గ్రామాలకు సంబంధించి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. వీటికోసం వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి, పనులు ప్రారంభించేలా కార్యక్రమాలు రూపొందాలి. అప్పుడే గ్రామీణ నిరుపేదలకు కూలీ కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరగలదు. ఇంతకాలం సిబ్బంది నిర్లక్ష్యం.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేమితో ఉపాధి పథకం నీరుగారి పోతోంది. దీంతో పాటు ప్రభుత్వం నుంచి ఉపాధిహామీ డబ్బులు సైతం సకాలంలో రాకపోవడంతో కూలీలు ఈ పనులకు వెళ్లేందుకు అనాసక్తి చూపుతున్నట్లు సమాచారం.

# పూలే గురించి ఇప్పుడు గుర్తొచ్చిందా

హైదరాబాద్, మహాత్మా జ్యోతిరావు పూలే గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గులాబీ నేతలు ఒక చెప్పు చూపిస్తే.. తాము వెయ్యి చెప్పులు చూపిస్తామని హెచ్చరించారు. బాల్క సుమన్ ఎవడో తెల్వదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబ అరాచకాలకు ఎంతో మంది బలయ్యారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పల్లె జీవితం నుంచి, ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడని తెలిపారు. ప్రగతిభవన్ గడీలను కూల్చి ప్రజలు తమ సమస్యలను చెప్పుకుంటున్నారని అన్నారు. అందెశ్రీ రాసిన గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీపై మాజీ సీఎం కేసీఆర్‌కు కనీస అవగాహన లేదని చెప్పారు. సబ్ ప్లాన్ కింద వచ్చిన నిధులన్నీ కేసీఆర్ కుటుంబం మింగేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్‌పైనా ప్రజలకు విశ్వాసం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ నియంత పాలనను ప్రజలు తొక్కి పాతరేశారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు చెప్పులు, చేతులు చూపించుడు మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ కోసం జీవితాలను త్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. పదేళ్లలో మహాత్మా జ్యోతిరావు పూలే కల్వకుంట్ల కవితకు గుర్తుకు రాలేదా.. అని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన సబ్ ప్లాన్, మూడెకరాల భూమి ఏమైందని నిలదీశారు. సలాంలు, గులాంలు చేసిన వారికే దళిత బంధు ఇచ్చారన్నారు. బీసీల గురించి, జ్యోతి రావు పూలే గురించి మాట్లాడే నైతిక హక్కు గులాబీ నేతలకు లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సామాజిక వర్గాలు, కార్పొరేషన్లు అన్ని నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. ఓట్ల కోసమే కేసీఆర్ తెలంగాణలో సామాజిక వర్గాలను వాడుకున్నారని ఆరోపించారు. అధికారం కోల్పోయి కల్వకుంట్ల కుటుంబం మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కల్వకుంట్ల తరం సరిపోతదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీలో తగిన గుణపాఠం చెప్పిన కల్వకుంట్ల కుటుంబానికి సిగ్గు రాలేదని దెప్పిపొడిచారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు అదే గుణపాఠం చెబుతారని రాములు నాయక్ హెచ్చరించారు.

# నల్గొండలో బహిరంగ సభ...

హైదరాబాద్ :సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను చేస్తున్నదని, వాస్తవాలను ప్రజా క్షేత్రంలో ఎంటగట్టాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.. ప్రతి ప్రాజెక్ట్ పై అధికారంలో ఉన్న సమయంలో శ్వేత పత్రాలను విడుదల చేశామని గుర్తు చేశారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల సాధనకోసం చేసిన పోరాటాలను, నిర్మించిన ప్రాజెక్ట్ లను, వాటి ద్వారా పొందుతున్న లబ్ధిని విస్తృతత స్థాయిలో ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీ నేతలు గత ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే వెంటనే దానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు..కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా పరిధిలోని ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించిన విషయంలో కాంగ్రెస్ పై భారీ ఉద్యమానికి సిద్ధం కావాలనే మెజార్టీ సభ్యుల అభిప్రాయంతో కెసిఆర్ ఏకీభవించారు.. ఈ నేపథ్యంలోనే కేఆర్ఎంబీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, తెలంగాణ ప్రయోజనాలపై ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకపోయే విధంగా ఉద్యమ కార్యాచరణ సిద్దం చేయాలని సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు కెసిఆర్ .

13న నల్గొండలో భారీ బహిరంగ సభ ..

తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబి కి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13 న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు.కృష్ణా నదీ జలాల పై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకాడికైనా పోరాడుతామని ఈ సమావేశంలో స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణ ను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తి తోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది, తెలంగాణ ఉద్యమ కారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్ లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబి కి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని., కాంగ్రేస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని., ప్రజా క్షేత్రం లో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బిఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

పదేళ్లు కాపాడుకున్నాం. పది రోజులలో అప్పగించేశారు..

"మా నీళ్లు మాకే " అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలం లోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్ల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రేస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం తో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతు తో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి,నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

హక్కుల కోసం పోరాడాల్సిందే తీర్మానం ఆమోదం

కాంగ్రేస్ ప్రభుత్వ ప్రమాదకర మూర?పు వైఖరి ని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణ కు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది. ఇది ఇలా ఉంటే బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మూడు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారి కేసీఆర్ పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. కృష్ణా జలాల పరిరక్షణ సభ ఏర్పాట్లను ఈ సందర్భంగా కేసీఆర్ సమీక్షించారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో దానిని గురించి సుదీర్ఘంగా చర్చించి, తీసుకోవలసిన చర్యలపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం లో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు,జి జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి,సబితా ఇంద్రా రెడ్డి, తలసాని,మల్లారెడ్డి, పువ్వాడ, సత్యవతి రా థోడ్,తోపాటు ఎమ్మెల్యే లు ఎంఎల్సీలు ఎంపీలు జెపి చైమన్లు కార్పొరేషన్ మా జీ మున్సిపల్ చైర్మన్లు రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఓట్లు 65 శాతం వస్తే వైసీపీకి 95 సీట్లు గ్యారంటీ...!



అమరావతి,ఏపీలో అధికార వైసీపీ మళ్లీ గెలుస్తుందా అన్న చర్చ సాగుతోంది. విపక్ష కూటమి బలంగా ముందుకు వస్తున్న వేళ రెండవసారి గెలుపు సాధించి జగన్ రికార్డు సృష్టిస్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఇక వరసబెట్టి గెలవడం అన్నది విన్నింగ్ మ్యాజిక్ అంటారు. దానిని జగన్ సాధించి తిరుగులేదు అనిపించుకుంటారా అన్నది కూడా అంతా చూస్తున్నారు. ఏపీలో ఎన్నికలు గట్టిగా రెండు నెలల ముంగిటకు వచ్చేశాయి. ఎన్నికల వేడి అయితే అంతటా ఉంది. అధికార వైసీపీ సిద్ధం సభలతో హోరెత్తిస్తూంటే విపక్ష తెలుగుదేశం రా కదలిరా అని అంటోంది. ఇవన్నీ ఇలా ఉంటే ఏపీలో వైసీపీకి ఉన్న ధీమా ఏంటి గెలిచే సీట్లు ఎన్ని అన్నది సర్వేల ద్వారా వెల్లడి అవుతున్నా కూడా విపక్షం కూడా ఏమీ తక్కువ తినడం లేదు. మాదే గెలుపు అని టీడీపీ అధినాయకత్వం తో పాటు జనసేన అధినేత పవన్ ధీమాగా ఉన్నారు. ఇక ఏపీలో చూస్తే ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. ఎవరి వ్యూహాలు వారికి ఉన్నాయి. ఓటు బ్యాంక్ అన్నది వైసీపీకి ఫలానా అని అంటున్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో చూస్తే సంక్షేమానికి పెద్ద పీట వేశారు. అయన గత అయిదేళ్లలో 124 సార్లు బటన్ నొక్కాను అని తానే స్వయంగా బహిరంగ సభలలో జనాలకు చెప్పుకున్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ నొక్కుడు ఓట్ల మీదనే పూర్తిగా ఆధారపడ్డారు అని అర్ధం అవుతోంది. జగన్ ఏంటి అన్నవి ఆయన సిద్ధం సభలలో చెబుతున్న దాన్ని బట్టి తీసుకుంటే నేను సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేర్చాను కాబట్టి అవి మళ్ళీ కంటిన్యూ కావాలంటే నాకే ఓట్లు వేయండి అని కోరుతున్నారు. జగన్ స్ట్రయిట్ క్వాశ్చన్ కాబట్టి వైసీపీ ఎలక్షన్ స్ట్రాటజీ ఇదే అని అర్ధం అవుతోంది. ఏపీలో మొత్తం రెండున్నర లక్షల కోట్లను ప్రజల ఖాతాలోకి నేరుగా నగదు వేశారు. ఇది దేశంలో ఎపుడూ జరగలేదు. సగటున చూస్తే అయిదేళ్లలో ప్రతీ కుటుంబానికి రెండు నుంచి మూడు లక్షల వరకు వివిధ పథకాల ద్వారా అందని లెక్క ఉంది ఏపీలో మొత్తం ఓటర్ల తాజా జాబితా ప్రకారం చూస్తే నాలుగు కోట్ల పది లక్షల వరకు ఉన్నారు. అందులో 85 శాతం మందికి జగన్ పథకాలు అందాయని అంటున్నారు. అంటే ఇది మూడున్నర కోట్ల కంటే ఎక్కువ. అయితే వీరంతా మళ్లీ ఓట్లేస్తే వైసీపీ తప్ప మరే పార్టీ అధికారంలోకి రాదు. అయితే ఇందులో కూడా ఫిల్టరింగ్ ఉంది. ఇతర పార్టీలకు లబ్ది చేకూర్చారు. కానీ వారు మాత్రం తమ పార్టీ అభిమానులకే ఓట్లు వేస్తారు. అలాగే వైసీపీ పథకాలు అందుకుంటున్నా ఆ పార్టీకే వేయాలన్నది కూడా లేని వారు కూడా ఉన్నారు. దీని మీద కచ్చితమైన లెక్కల కోసం లబ్దిదారులను సర్వే చేస్తే కటకటిన 65 శాతం మంది మాత్రమే జగన్ బటన్ నొక్కుడు పథకాలకు అనుకూలంగా ఓట్లు వేస్తారు అని అంటున్నారు. వారు మాత్రమే జగన్ కోసం తాము రెండు సార్లు బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఈ నంబర్ ని ఓట్లు కన్వర్ట్ చేస్తే రెండు పై చిలుకు ఓటర్లు మాత్రమే జగన్ వైపుగా ఉన్నట్లు తెలుస్తుంది. అంటే సాగానికి ఒకింత ఎక్కువ. దాన్ని సీట్లుగా కన్వర్ట్ చేసుకుంటే మొత్తం 175 సీట్లకు గానూ జగన్ కి 95 సీట్లు వచ్చాయి అన్నది సెఫాలజిస్టులు చేస్తున్న సర్వేలలో వెల్లడి అవుతున్న విషయం తెలిసిందే. ! ఇక ఈ సర్వేలలో తేలుతున్న విషయం ఏంటి అంటే మధ్యతరగతి వర్గాలు, యువత, నిరుద్యోగులలో నూటికి ఎనభై శాతం ఓట్లు టీడీపీకే పడతాయని లెక్క తేల్చారు. ఇక ఏపీలో చూస్తే రూరల్ అర్బన్ సెక్టార్ రెండుగా డివిజన్ ఉంది. ఇందులో అర్బన్ సెక్టార్ అంతా టీడీపీకి జై కొడుతోంది. అయితే మొత్తం అసెంబ్లీ సీట్లలో అర్బన్ సీట్లు ముప్పయి శాతం మాత్రమే ఉండటం వైసీపీకి ఒకింత సేఫ్ గా ఉంది. ఈ అర్బన్ సెక్టార్ లో నూటికి 75 శాతం ఓట్లు టీడీపీకే పడతాయని అంటున్నారు. ఇక రూరల్ బేస్ అంతా వైసీపీకి జై కొడుతోంది. అక్కడే వైసీపీ బలంగా ఉందని అంటున్నారు. ఇక వైసీపీ పథకాల వల్ల లబ్ది పొందినది కూడా ఎక్కువగా రూరల్ సెక్టార్ లోనే కావడం వైసీపీకి అసలైన బలం అని అంటున్నారు. వైసీపీ లబ్దిదారులలో నూటికి అరవై అయిదు శాతం మంది వైసీపీకే వేస్తామని చెప్పడం వల్ల వైసీపీ 95 సీట్లతో బయటపడే అవకాశం ఉంది అయితే అన్నది సర్వేల మొత్తం విశ్లేషణగా మారింది. మొత్తం మీద చూస్తే వైసీపీ 2024 ఎన్నికల్లో మరోసారి గెలిచేందుకు బటన్ నొక్కుడు పథకాలే కారణం అవుతుందని అది కూడా రూరల్ బెల్ట్ లోనే అని సర్వేలు తేల్చాయి. సో వైసీపీకి ఈసారి గెలుపు గ్యారంటీ గతంలో వచ్చిన 151 సీట్లలో 55 దాకా కోల్పోతుంది అన్నది కూడా ఈ సర్వేలు చెబుతున్న నగ్న సత్యం. కాబట్టి ఆర్ట్ గా అధికార పార్టీ ఉండాల్సిందే అంటున్నారు.

# కరీంనగర్ లో బండి నడక నల్లేరు మీద కాదు!



హైదరాబాద్,తెలంగాణలో బీజేపీ ప్రస్థానం ఆశలు, నిరాశల మధ్య కొనసాగుతోంది. అధికారం తథ్యం అంటూ ఆత్మవిశ్వాసంతో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి దిగిన ఆ పార్టీకి నిరాశ తప్పలేదు. ఇప్పుడు మళ్లీ వచ్చే లోక్ సభ ఎన్నికలలో అత్యధిక సా?నాలలో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. బీజేపీ ఇటీవలి అసెంబ్లీలో ఎన్నికల సింగిల్ డిజిట్ దాటకపోయినా ఎనిమిది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుని గౌరవ ప్రదమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చిందనే చెప్పాలి. అయితే ఆ ఎన్నికలలో అధికారమే తరువాయి అన్నంతగా ఆ పార్టీ తెలంగాణలో చేసిన ప్రచారం కారణంగా ఆ పార్టీ సింగిల్ డిజిట్ పార్టీయే అంటూ ప్రత్యర్థులు చేసిన విమర్శలు నిజమయ్యాయి. ఇక ఇప్పుడు ఆ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలపై దృష్టి సారించింది. 2019 సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో నాలుగింటిలో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆ స్కోరును అధిగమించాలన్న పట్టుదలతో ఉంది. వీలైతే అసెంబ్లీ ఎన్నికలలో సాధించలేని డబుల్ డిజిట్ ను ఈ సార్వత్రిక ఎన్నికలలో సాధించాలని ఆశపడుతోంది. అయితే ఆ ఆశ నెరవేరుతుందా? లేదా అన్నది పక్కన పెడితే.. గత సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన స్థానాలను నిలబెట్టుకుంటుందా? అంటే పరిశీలకులు అదంతా ఈజీ కాదంటున్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో కరీంనగర్ లోక్ సభ స్థానంలో విజయం సాధించిన బండి సంజయ్ కు ఈ సారి అక్కడ గాలి వీస్తోందని, ఆయన విజయం నల్లేరు మీద నడక ఇంకెంత మాత్రం కాదనీ చెబుతున్నారు. అయితే అయోధ్య రామమందిరం ప్రభావం పడితే మాత్రం రాష్ట్రంలో బీజేపీ పలు లోక్ సభ స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని అంటున్నారు. బండి సంజయ్ కు అది కలిసి వస్తే కనుక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు. అయితే బండి సంజయ్ విజయాని కాంగ్రెస్ రూపంలో గండం ఉందని కూడా చెబుతున్నారు. అయితే ఇక్కడ బీఆర్ఎస్ బలహీనంగా ఉండటం, అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట జరిగిన పరిగణనలోని కరీంనగర్ తీసుకుంటే తెలంగాణ మొత్తం బీజేపీకి గ్యారంటీ అని చెప్పడానికి ఒక్కటే స్థానం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. నిజానికి గత అసెంబ్లీ ఎన్నికల ముందు బండి సంజయ్ ను బీజేపీ అధిష్టానం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించడంతో పార్టీలోనే కాకుండా సామాన్య జనంలో కూడా ఆయన పట్ల సానుభూతి వ్యక్తం అవుతోంది. అయితే ఆ సానుభూతి ఆయనకు అసెంబ్లీ ఎన్నికలలో పెద్దగా ఉపయోగపడలేదు. ఆయన పోటీ చేసిన కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పరాజయం పాలు కావడమే ఇందుకు నిదర్శనం. అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో బీజేపీ శ్రేణులు బాగా డీలా పడ్డాయి. అదే సమయంలో ఎన్నికల ముందు బండి సంజయ్ కు పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవి నుంచి తొలగించిన బీజేపీ హైకమాండ్ వైఖరి పట్ల కూడా గుర్రుగానే ఉన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడి, జైలు పాలైన, పలు కేసుల్లో ఉన్న బండి సంజయ్ విషయంలో బీజేపీ అధిష్ఠానం తీరు కారణంగానే గెలుపు తథ్యమనుకున్న పలు స్థానాల్లో గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఓటమిని మూటగట్టుకున్న అసంతృప్తి క్యాడర్‌లో ఉంది. ఆ కారణంగానే బీజేపీలో పెద్దగా జోష్ కనిపించడం లేదు.

# సరిహద్దులగుండా చౌకబియ్యం ..చెక్‌పోస్టులతో అడ్డుకునే యత్నాలు



నిజామాబాద్, ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టింది. క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి ఎక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాల ను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల డీలర్లు లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేస్తారు. ఈ బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణా ల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగో లు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు సైతం అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. నలుగురు విశ్రాంత అధికారులతో పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉద్యోగ విరమణ చేసిన ఎస్పీ స్థాయి అధికారితోపాటు, డిప్యూటీ డైరెక్టర్, ఏఎస్‌వో, సబ్ ఇన్‌స్పెక్టర్ బృందంలో సభ్యులుగా ఉంటారు. వీరు క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను పరిశీలిస్తారు. బియ్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో పాఠశాలలు, వసతిగృహాలకు మరలకుండా చర్యలు తీసుకుంటారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదల కు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేరకుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు.

# హైదరాబాద్ లేకపోవడంతో ఏటా రూ.13వేల కోట్ల నష్టం

హైదరాబాద్ : 60 ఏళ్లు కష్టపడి హైదరాబాద్ లాంటి నగరాన్ని నిర్మించుకున్నామని, కానీ విభజనలో దానిని కోల్పోయామని సిఎం జగన్ అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎపి తలసరి ఆదాయం బాగా తగ్గిపోయిందని. హైదరాబాద్‌ను కోల్పోయాక ఎపి ప్రతి ఏడాది రూ.13 వేల కోట్ల ఆదాయం నష్టపోతుందన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడారు. ప్రతి రాష్ట్రానికి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలు ఉండాలన్నారు. అందుకే వదే వదే విశాఖ ప్రస్థానం తీసుకొస్తానన్నారు.ప్రతి రాష్ట్రానికి ఓ ఆర్థిక నగరం కావాలి. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో వచ్చామన్న సిఎం జగన్ ఐదు ప్రజా బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి కాల్ లాంటి సంక్షోభం ఎప్పుడూ చూడడానికి. కోవిడ్ మహమ్మారి వల్ల కొన్ని ఖర్చులు అనూహ్యంగా పెరిగిపోయాయి. ప్రభావం కారణంగా రాష్ట్ర ఆదాయం భారీగా తగ్గిందన్నా రు. ఈ మూడేళ్లలో రూ.66 వేల కోట్లు నష్టపోయాయి.గత ప్రభుత్వ అసమర్ధ పాలన ప్రభావం రాష్ట్రంపై పడిందని. కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు తగ్గాయి. ఈ పరిస్థితులన్నీ అధిగమించి రాష్ట్రంలో గొప్పపాలన అందించామన్నారు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడగొట్టడమే కాదు.. ప్రత్యేక హోదా కోసం కనీసం చట్టంలో కూడా చేర్చలేదని అన్నారు. చట్టంలో ఈ ప్రదర్శన ఉంటే కోర్టుకు వెళ్లి యినా ప్రత్యేక హోదా



తెచ్చుకునేవాళ్లమని స్పష్టం చేశా రు. ఇలా రాష్ట్రాన్ని విభజించడమే కాకుండా, ప్రత్యేక హో దాను చట్టంలో చేర్చడం చాలా నష్టపోవాల్సి వస్తోంది. ఈ కారణంగానే మనపై ఆధారపడే ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్ప.. ప్రత్యేక హోదా దక్కడం ఎండమావిగానే కనిపిస్తుందని. అందుకే ఏ ప్రభుత్వం వచ్చినా కూ డా స్పష్టమైన మెజారిటీ రాకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. కనీసం మన సపోర్టుపై ఆధారపడే ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందేమోనని ఆశగా ఉంది.

# నల్లగొండ నుంచే మా ఉద్యమం

హైదరాబాద్,నల్గొండ నుంచి మరో ఉద్యమానికి పూనుకుంటున్నామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. 13వ తేదీన నల్గొండ కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. నల్గొండ ఎస్పీ మాటలను తాము పట్టించుకోమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిన మాటలనే ఎస్పీ చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి గురువు దివంగత సీఎం వైఎస్సారే తమను ఏం చేయలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణ తెచ్చారని తెలిపారు. అలాంటి కేసీఆర్‌కు ఏం చేయాలో తెలుసునని అన్నారు. నల్గొండ సభ జరిగి తీరుతుందని తేల్చిచెప్పారు. కోర్టుకు వెళ్లయినా అనుమతి తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ కీలక నేతలతో తెలంగాణ భవన్‌లో మంగళవారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సంబంధించిన విషయాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ సమావేశాన్ని చాలా తేలికగా తీసుకుందని చెప్పారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకు అప్పగిస్తామని రేవంత్ ప్రభుత్వం ఒప్పుకోవడం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని చెప్పారు. చేసిన తప్పుకు సీఎం రేవంత్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. కృష్ణా నీటి వాటాను తేల్చే దాకా తమ




పోరాటం ఆగదని హెచ్చరించారు. తమ పోరాటం ఒక్క నల్గొండకు పరిమితం కాదని.. తెలంగాణలో గడప గడపకు తీసుకెళ్తామని.. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరిస్తామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచితంగా చేసిన తప్పిదం వల్ల తాగు నీరు, విద్యుత్ ఉత్పత్తికి కేఆర్ఎంబీ దయా దాక్షిణ్యాల మీద ఆధార పడాల్సి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన వల్ల కృష్ణా నీటిని కృష్ణార్పణం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత బాధ్యతారహిత్యంగా ఉంటుందా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షాలను తిట్టడమే ఎజెండాగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్




హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రూప్ -1 పోస్టులను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో తొమ్మిది శాఖల్లో 60 గ్రూప్-1 పో స్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు ఇచ్చింది. కొత్త గా అనుమతి పొందిన ఉద్యోగాల్లో 24 డిఎస్‌పి, 19 ఎం పిడిఒ, నాలుగు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి, మూడు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, మూడు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, మూడు డిప్యూటీ కలెక్టర్, రెండు జిల్లా పంచాయతీ అధికారి, ఒక అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, ఒక జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు ఉన్నాయి. గతంలో 503 గ్రూప్ 1 పోస్టులకు టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వగా, తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం లభించింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 563కు చేరింది. త్వరగా గ్రూప్ -1కి సంబంధించిన నోటిఫికేషన్, షెడ్యూల్‌ను జారీ చేసి నియామక ప్రక్రియ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్‌సి)ని ఆదేశించింది.

అనుబంధ ప్రకటననా..? కొత్త నోటిఫికేషనా..?

2022 ఏప్రిల్ 26న వివిధ శాఖల్లోని 503 1 పోస్టుల కోసం టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్ గ్రూప్ జారీ చేసింది. కొత్తగా 60 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తారా..? లేదా పాత నోటిఫికేషన్‌కు అనుబంధ ప్రకటన జారీ చేసి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నారా? అనే విషయంపై టిఎస్‌పిఎస్‌సి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

రెండు సార్లు రద్దయిన గ్రూప్ 1 ప్రిలిమ్స్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ రెండు సార్లు పరీక్ష జరిగింది. 2022లో తెలంగాణలో 503 పోస్టులతో తొలి గ్రూప్ 1 నోటిఫికేషన్ వెలువడగా, ఈ ఉద్యోగాలు రాష్ట్రవ్యాప్తంగా 3,80,202 మంది దరఖాస్తు చేసుకున్నారు. అదే ఏడాది అక్టోబరు 16న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,85,916 మంది బాండ్లు. గత ఏడాది జనవరిలో 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని మెయిన్స్‌కు ఎంపిక చేసింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ కూడా వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడడంతో కమీషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి అదే ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేయడంతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేశారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబరు 16న నిర్వహించిన పద్ధతిలోనే జూన్ 11న పరీక్ష జరగకపోవడం అనుమానాలకు తావిస్తోందని పిటిషనర్లు వాదించారు. వాదనలు విన్న హైకోర్టు ప్రిలిమ్స్ రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని తీర్పు ఇవ్వబడింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం టిఎస్‌పిఎస్‌సిని ఆదేశించింది.

# అడవుల రక్షణకు కఠిన చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం,జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఇలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చ ర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com